జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

జీవాలకు టీకా వేస్తున్న వీఎల్‌హో మంజుల

కోటగిరి, మే 27 : జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ సురేశ్‌కుమార్ అన్నారు. ఉమ్మడి కోటగిరి మండలంలోని పలు గ్రామాల్లో పశువైద్య సిబ్బంది సోమవారం ఇంటింటికీ తిరిగి టీకాలు వేశారు. వానకాలంలో మొలిచే కొత్త గడ్డిని తినడం ద్వారా జీవాలు అనారోగ్యానికి గురవుతాయని, జీవాలకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టం మనోహర్, పశువైద్య సహాయకురాలు మంజుల, సిబ్బంది, పెంపకదారులు పాల్గొన్నారు.

నిధి ఆప్‌కే నికత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పల్లెప్రకృతివనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో మధురిమ

డిచ్‌పల్లి, మే 27: ప్రతినెలా 27న నిర్వహించే నిధి ఆప్కే నికత్ 2.0 కార్యక్రమాన్ని పెన్షన్‌దారులు, పీఎఫ్ చందాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రావణ్‌కుమార్ కోరారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని రమణాబాయి సీ పటేల్ బీడీ కంపెనీలో నిధి ఆప్‌కే నికత్ 2.0 కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పలువురు పెన్షన్ దారులు, పీఎఫ్ చందాదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

పల్లెప్రకృతివనం, వైకుంఠధామం పరిశీలన

సారంగాపూర్, మే 27 : రూరల్ మండలంలోని చక్రధర్‌నగర్ తండాలో ఎంపీడీవో మధురిమ సోమవారం పర్యటించారు. పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పల్లెప్రకృతివనం, వైకుంఠధామాన్ని పరిశీలించారు. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతకు కృషిచేయాలని, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు.

ఇందూరు కవులకు ఆహ్వానం

సుభాష్‌నగర్, మే 27 : హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ డాక్టర్ దేవులపల్లి రామానుజారావు కళా మందిరంలో ఈ నెల 29, 30వ తేదీల్లో నిర్వహించనున్న కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళనం నిర్వహించనున్నారు. పలు విభాగాల్లో జిల్లాకు చెందిన కవులు, కవయిత్రులు పాల్గొనాలని నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందినట్లు జిల్లా బాల సాహిత్య వేదిక అధ్యక్షుడు కాసర్ల నరేశ్‌రావు తెలిపారు. బడిలో తెలుగు భాష చర్చగోష్ఠి సదస్సులో వీఆర్‌శర్మ, శారదాహన్మాండ్లు, బాలసాహిత్యం గ్రంథాలయాలు అనే చర్చ గోష్ఠికి సమన్వయకర్తగా కాసర్ల నరేశ్‌రావు, ప్రవీణ్‌శర్మ, గంట్యాల ప్రసాద్, చింతల శ్రీనివాస్ గుప్తా, అరుంధతి, ఎం.రంగాచారి, కందకుర్తి ఆనంద్, శ్రీమన్ నారాయణాచారి తదితరులు హాజరుకానున్నట్లు వివరించారు.

నెహ్రూకు ఘన నివాళి

నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

ముప్కాల్(మెండోరా), మే27: వర్ధంతి సందర్భంగా మెండోరా మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిపారుదల శాఖ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి ఉద్యోగులు నివాళులర్పించారు. సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీనివాస్ మాట్లడుతూ.. 1963లో పోచంపాడ్‌లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి నెహ్రూ శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఈఈ చక్రపాణి, డీఈ గణేశ్, సూపరింటెండెంట్ గైని.గంగారాం, ఎంటీపీఏ రమణ, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి మొక్కలు సిద్ధం చేయాలి

రెంజల్, మే 27: హరితహారంలో భాగంగా నర్సరీలో పెంచిన అన్ని రకాల మొక్కలను పంపిణీకి సిద్ధం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ జీపీ కార్యదర్శి వెంకట్‌రమణను ఆదేశించారు. సోమవారం మండలంలోని వీరన్నగుట్ట తండాలో నర్సరీ, ప్రకృతి వనం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం, సాయంత్రం నీరు పెట్టి మొక్కలను కాపాడాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో గౌసొద్దీన్, జీపీ కార్యదర్శి ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.

NT-339514-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

సిరికొండ మండలం కొండూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో వెంకటేశ్

మోర్తాడ్ మండలం పాలెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

సారంగాపూర్/ కోటగిరి/ సిరికొండ/మోర్తాడ్/ వేల్పూర్/ ముప్కాల్/ఆర్మూర్‌టౌన్/రెంజల్, మే 27 : లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలను కొనుగోలు చేయాలని వ్యవసాయాధికారులు రైతులకు సూచించారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో వ్యవసాయాధికారులు రైతులతో సోమవారం సమావేశాలు ఏర్పాటు చేసి వానకాలంలో సాగు పద్ధతులు, విత్తనాల ఎంపిక తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

రూరల్ మండలంలోని పాల్దా గ్రామంలో చిన్న, సన్నకారు రైతులతో మండల వ్యవసాయాధికారి హీరాజాదవ్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. విత్తనాలు కొనుగోలు చేసిన అనంతరం రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఖానాపూర్ శివారులో ఉన్న విత్తనాల షాపును తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో జ్ఞానేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ధీరేందర్ పాల్గొన్నారు. పొతంగల్‌లో ఏఈవో సుప్రియ, కోటగిరిలో ఏవో శ్రీనివాసరావు విత్తన దుకాణాలను తనిఖీలు చేశారు. కార్యక్రమంలో ఏఈవో గౌస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో వానకాలం సీజన్‌లో పంటలసాగుపై అవగాహన కల్పించారు. విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగు పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశ్, నిఖిల్, కృష్ణారెడ్డి, శివాణి పాల్గొన్నారు.

మోర్తాడ్ మండలం పాలెం, తిమ్మాపూర్, దొన్కల్, వడ్యాట్ గ్రామాల్లో ఏవో లావణ్య రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సీడ్ బ్యాగ్, ట్యాగ్‌లను పంటకాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం డీలర్ల దుకాణాలను ఏవో లావణ్య తనిఖీ చేశారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమాల్లో ఏఈవోలు రంజిత్, శ్రీలత, మోహన్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కమ్మర్‌పల్లి వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ హెచ్చరించారు. కమ్మర్‌పల్లిలో మండలంలో డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తనాలు అమ్మిన వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. అనంతరం కోనాపూర్, నాగాపూర్, బషీరాబాద్, హాసాకొత్తూర్ గ్రామాల్లో విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఏఈవోలు సాయిరాంరాజు, రమేశ్, కావ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ మండలంలోని రామన్నపేట్, కుకునూర్, అమీనాపూర్, పోచంపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నర్సయ్య, ఈవోలు ప్రశాంత్, షబ్బీర్ పాల్గొన్నారు.

ముప్కాల్ మండలం రెంజర్ల, వేంపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు కొనుగోళ్లపై రైతులకు వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆర్మూర్ మండలంలోని గోవింద్ పేట్, ఫత్తేపూర్, పిప్రి, ఇస్సాపల్లి, దేగాం, రాంపూర్ గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించారని మండల వ్యవసాయాధికారి హరికృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు నరేశ్, శరత్‌చంద్ర, వసంత లక్ష్మి, శివాణి పాల్గొన్నారు.

రెంజల్ మండలంలోని కందకుర్తి, దూపల్లి, సాటాపూర్, నీలా గ్రామాల్లో విత్తనాలు కొనుగోలు సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రతలను ఏవో లక్ష్మీకాంత్‌రెడ్డి వివరించారు. ఏఈవోలు గొపికృష్ణ, కవిత, అజయ్, రైతులు పాల్గొన్నారు.

రామన్నపేట్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి నర్సయ్య

రైతులకు అవగాహన కల్పిస్తున్న ముప్కాల్ ఏవో రాజ్‌కుమార్

స్కూల్ యూనిఫామ్ కుట్టే విధానంపై అవగాహన

భీమ్‌గల్, మే 27: మండల కేంద్రంలోని ఐకేపీ సెర్ప్ భీమ్‌గల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్కూల్ యూనిఫామ్ కుట్టే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీఎం రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ సీసీ నరేశ్, సాయిలు, గడాల రఘుపతి, భాస్కర్, గంగాలలిత, మహిళ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఇసుక ట్రాక్టర్ సీజ్

రెంజల్, మే 27: మండలంలో కందకుర్తి వాగులో ఇసుక లోడ్‌తో ఉన్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సాయన్న సోమవారం తెలిపారు. కందకుర్తి వద్ద గోదావరిలోని హరిద్రా భూగంలో ఇసుక లోడ్‌తో ట్రాక్టర్ ఉందని, అనుమతి పత్రాలు లేక పోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు. జరిమానా కోసం తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలలను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌లో పాఠశాల పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో సాయాగౌడ్

మోర్తాడ్/బోధన్/బాల్కొండ/మాక్లూర్, మే27:

పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద చేపట్టిన పనులను పూర్తి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయాగౌడ్ సూచించారు. కమ్మర్‌పల్లి మండలంలోని నాగాపూర్, కమ్మర్‌పల్లి, హాసాకొత్తూర్, బషీరాబాద్, కేసీతండా, వీజేతండా, ఇనాయత్‌నగర్, నర్సాపూర్, కోనాసముందర్ గ్రామాల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులన్నీ ముగింపుదశలో ఉన్నాయని మరింత వేగంగా పనులు జరిపించేలా చూడాలని చెప్పారు. మండల కేంద్రంలోని ఐకేపీ టైలరింగ్ సెంటర్‌ను డీఆర్‌డీవో సందర్శించిన ఆయన మాట్లాడారు. మండలానికి సంబంధించి బాలికల డ్రెస్ మెటీరియల్ ఇచ్చామని, మిగతా డ్రెస్ మెటీరియల్ కూడా అందజేస్తామని, 15 రోజుల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టి మండల వ్యాప్తంగా అందించే విధంగా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎంఈవో ఆంధ్రయ్య, ఏపీఎం గంగాధర్ పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలోని 25 అమ్మ ఆదర్శ పాఠశాలలను మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి తనిఖీచేశారు. తాగునీటి సమస్య, టాయిలెట్స్ తదితర మరమ్మతు పనులు ఆయన ఆరాతీశారు. పనులు సకాలంలో పూర్తయ్యేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్‌ను డీపీవో తరుణ్ పరిశీలించారు. పాఠశాలలో మిగిలిన పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ ఏఈ వినీత్‌కు ఆదేశించారు. విద్యుత్, తాగునీరు సౌకర్యం కల్పించాలని చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో విజయేంద్రరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి తదితరులున్నారు. మాక్లూర్ మండలంలోని ధర్మోరా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండల ప్రత్యేకాధికారి ముత్తెన్న, ఎంపీవో శ్రీనివాస్, పీఆర్ ఏఈలు పరిశీలించారు. వారి వెంట హెచ్‌ఎం రాజేశ్, పంచాయతీ కార్యదర్శి డి.సుభాష్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో పనులను పరిశీలించిన డీపీవో తరుణ్

మాక్లూర్ మండలం ధర్మోరాలో పనులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి ముత్తెన్న

ఘనంగా బీరప్ప కల్యాణం

సారంగాపూర్/ డిచ్‌పల్లి, మే 27 : మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో కుర్మ కులస్తుల ఆధ్వర్యంలో బీరప్ప ఆలయ వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బీరప్ప కల్యాణాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఉత్సవాల్లో పాల్గొని కల్యాణాన్ని వీక్షించి, పూజలు చేశారు. కార్యక్రమంలో కుర్మ కులసంఘ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలంలోని సాంపల్లి తండాలో సేవాలాల్ మహరాజ్, జగదాంబ మాత, రామ్‌రావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై పూజలు చేశారు.

బీరప్ప కల్యాణంలో పాల్గొన్న కుర్మ కులస్తులు

మహిళా సంఘాలకు రూ. 67.32 కోట్ల రుణాలు

రుణాలపై చర్చిస్తున్న మహిళా సంఘాల సభ్యులు, అధికారులు

నవీపేట, మే 27: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాలకు 2024-25 సంవత్సరానికి గాను బ్యాంకుల ద్వారా రూ. 67.32 కోట్ల రుణాలను ఇచ్చేందుకు లక్ష్యంగా నిర్దేశించామని మండల సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక పరిస్థితుల దృశ్య ఈ ఎడాది వివిధ బ్యాంకుల ద్వారా రుణాలను అందచేసే విధంగా అధికారులు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించడంతో బ్యాంక్ అధికారుల రుణాలను ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని సంఘ సభ్యులు వివిధ వ్యాపారాలు చేస్తూ ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారని అన్నారు. ఈ ఎడది కూడా ఆయా గ్రామాలకు చెందిన సంఘ సభ్యులకు రూ. 67.32 కోట్లు రుణాల ఇవ్వాలని సంఘ సభ్యులు తీర్మానం చేశారు. సంఘ సభ్యులకు బీమా సౌకర్యంపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం భూమేశ్వర్‌గౌడ్, సీసీలు, వీవోలు, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

'అమ్మ ఆదర్శ పాఠశాల' పనులను త్వరగా పూర్తిచేయాలి

ఘన్‌పూర్ పాఠశాలలో మరమ్మతు పనులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి యోహాన్

డిచ్‌పల్లి/ సిరికొండ, మే 27 : కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికారి యోహాన్ అన్నారు. డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్, డిచ్‌పల్లి పోలీస్‌క్యాంపు, నడ్పల్లి జీపీల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, ఏఈఈఆర్ శ్రీధర్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. నాణ్యతతో పనులు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో కార్యాలయ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, వీవీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సిరికొండ ప్రత్యేకాధికారి డీటీడీవో నాగారావు పరిశీలించారు. వర్జిన్ తండా, మీరాబాయి తండా స్కూల్‌లో విద్యుత్ పనులను పరిశీలించారు. ఆయన వెంట పీఆర్‌ఏ అహ్మద్ హుస్సేన్ ఉన్నారు.

పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఖలీల్‌వాడి, మే 27 : ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని లంబాడా స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డీఈవో దుర్గాప్రసాద్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జీవన్ రాథోడ్ మాట్లాడుతూ.. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని, అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి జాదవ్ సాయికృష్ణ పాల్గొన్నారు.

బేకరీలో కాలం చెల్లిన చాకెట్ల విక్రయం

ఆర్మూర్‌టౌన్, మే27: పట్టణంలోని ఓ బేకరిలో కాలం చెల్లిన చాకెట్లను విక్రయించగా... వాటిని తిన్న చిన్నారులు వాంతులు, విరేచనాలకు గురయ్యారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు బేకరీకి చేరుకొని కాలం చెల్లిన చాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై ఎస్‌హెచ్‌వో రవి కుమార్‌ను వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

బీడీ కార్మికురాలికి ఘన నివాళి

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవీపేట, మే 27: మండలంలోని జన్నేపల్లి గ్రామంలో సోమవారం బీడీ కార్మిక సంఘం నాయకురాలు షరీఫా బేగం మృతి చెందగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు, బీడీ కార్మికులు నివాళులర్పించారు. జన్నేపల్లికి చెందిన షరీఫాబేగం బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడం చేశారని పలువురు గుర్తు చేశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె ఆదివారం రాత్రి తన స్వగ్రామంలో కన్నుమూశారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సర్సింగ్‌రావు, సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి, నాయకులు రచ్చ సుదర్శన్, మాజీ సర్పంచ్ సబిత సంజీవ్‌రావు, ఎంపీటీసీ బట్టు రాణి లక్ష్మణ్ రావు, మాజీ ఉప సర్పంచ్ రాజు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు బీడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సంబురాలు

స్వీట్లు తినిపించుకుంటున్న బీడీ కార్మికులు, నాయకులు

నవీపేట,మే 27: మండల కేంద్రంలో బీడీ యాజమాన్యం బీడీ కార్మికులకు వేతనాలు పెంచడాన్ని హర్షిస్తూ తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం(బీఎల్‌టీయూ) ఆధ్వర్యంలో సోమవారం బీడీ కార్మికులు సంబురాలు నిర్వహించారు. బీఎల్‌టీయూ యూనియన్ పోరాట ఫలితంగానే బీడీ కార్మికులకు వేతనాలు పెరిగాయని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిరాములు పేర్కొన్నారు. బీడీలు చుట్టే కార్మికలకు రూ. 4.25, బీడీ ప్యాకర్లకు ఉన్న వేతనంపై రూ. 3.650, బట్టీ చాటన్ కార్మికులకు రూ. 1700, పెంచినట్లు సిద్దిరాములు పేర్కొన్నారు. కార్మికులు కార్మిక నాయకుడు సిద్దిరాములను సన్మానించారు. కార్యక్రమంలో హరి, అశోక్, శ్రీనివాస్, ప్రసాద్, కిషన్, నర్సయ్య, మురళి, ప్రమీలా, ఏముల దేవి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు వేతనం పెంపు..

ఆర్మూర్‌టౌన్, మే27: బీడీ కార్మికులకు వేతనం పెరగనుందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ముత్తన్న అన్నారు. పట్టణంలోని కుమారన్న భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వేతనాలు పెరగడంతో రాష్ట్రంలో సుమారు ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆసంఘం నాయకులు, సత్తెక్క, నజీర్, శ్రీనివాస్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **నేడు కోటగిరిలో ఎన్టీఆర్ జయంతి -** కోటగిరి, మే 27 : మండల కేంద్రంలో నేడు (మంగళవారం) దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ అభిమానులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటగిరిలోని మిర్జాపూర్‌క్యాంప్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు ఉత్సవాలు నిర్వహిస్తామని, అభిమానులు తరలిరావాలని కోరారు.
- **ఉపాధి హామీ పనుల పరిశీలన -** సిరికొండ, మే 27 : మండలంలోని రావుట్ల గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఏఐపీఈఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రామకృష్ణ సోమవారం పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. కొలతలతో పని లేకుండా కూలీలకు రూ. 700 ఇవ్వాలని డిమాండ్ చేశారు.
- **రమాబాయి వర్ధంతి -** ఖలీల్‌వాడి, మే 27 : జిల్లా కేంద్రంలోని పోచమ్మ గల్లీలో మాల సంఘం ఆధ్వర్యంలో మాతా రమాబాయి 89వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పులి జైపాల్, ప్రధాన కార్యదర్శి నీలగిరి సాయికిరణ్, కోశాధికారి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు రాకేశ్, సలహాదారుడు నాంది సుశీల్ పాల్గొన్నారు.